పాతనగరంలో నామినేషన్లు

కార్వాన్, నవంబర్ 6 : కార్వాన్ నియోజకవర్గం నుంచి ఎంఐఎం అభ్యర్థిగా ప్రస్తుత కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహినుద్దీన్ సోమవారం తన నామినేషన్ పత్రాన్ని గోల్కొండ తహసీల్దార్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి డి. కొమరయ్యకు అందజేశారు. అంతకు ముందు హకీంపేట్‌లోని తన నివాసం నుంచి ర్యాలీగా వేలాది మంది కార్యకర్తలతో కలిసి హకీంపేట్, టోలిచౌకి, నానల్ నగర్, లంగర్‌హౌస్ మీదుగా పార్టీ కార్యకర్తలు, అనుచరులతో కలిసి రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి చేరుకున్నారు. కార్వాన్ ఎమ్మెల్యేగా ఉన్న తనకు మరోసారి అవకాశం ఇవ్వాలని నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ఎం.స్వామియాదవ్, నసీరుద్దీన్ మాజీ కార్పొరేటర్ ఎం.రాజేందర్ యాదవ్ పాల్గొన్నారు.

ఒక్క నామినేషన్ మాత్రమే దాఖలు

కార్వాన్ నియోజకవర్గం ఆర్ఓ డి. కొమరయ్య మాట్లాడుతూ..ఇప్పటివరకు ఒక్క నామినేషన్ మాత్రమే దాఖలైనట్లు తెలిపారు. కార్వాన్ నియోజకవర్గం నుంచి ఎంఐఎం అభ్యర్థిగా కౌసర్ మొహినుద్దీన్ ఒక సెట్ నామినేషన్ దాఖలు చేసినట్లు తెలిపారు.

కార్వాన్ ఎంఐఎం ఎమ్మెల్యే అభ్యర్థి పర్యటన

మెహిదీపట్నం, నవంబర్ 6 : ప్రజలకు ఉత్తమ సేవలు అందించామని, అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు తనకు ఓటు వేసి గెలిపించాలని కార్వాన్ ఎంఐఎం ఎమ్మెల్యే అభ్యర్థి కౌసర్ మొహినుద్దీన్ అన్నారు. సోమవారం కార్వాన్ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన తర్వాత కౌసర్ మొహినుద్దీన్ లంగర్‌హౌస్‌లో పర్యటించారు. లంగర్‌హౌస్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలను చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధిని అందించామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు శివ శంకర్, రేణుక, మేఘరాజ్, గోపాల్, శారద, లక్ష్మీనారాయణమ్మ పాల్గొన్నారు.

లంగర్‌హౌస్‌లో పర్యటిస్తున్న కార్వాన్ ఎంఐఎం ఎమ్మెల్యే అభ్యర్థి కౌసర్ మొహినుద్దీన్

కార్వాన్ ఎంఐఎం అభ్యర్థిగా రిటర్నింగ్ అధికారి కొమరయ్యకు నామినేషన్ పత్రం అందజేస్తున్న కౌసర్ మొహినుద్దీన్

ఎంఐఎం అభ్యర్థి నామినేషన్ దాఖలు

మెహిదీపట్నం, నవంబర్ 6 : నాంపల్లి నియోజకవర్గంలో నామినేషన్ల దాఖలు పర్వం కొనసాగుతున్నది. ఈ నెల 3న నామినేషన్ల పర్వం ప్రారంభం కాగా ఇప్పటి వరకు రెండు మాత్రమే దాఖలు అయ్యాయి. సోమవారం నాంపల్లి నియోజకవర్గం ఎంఐఎం అభ్యర్థిగా నగర మాజీ మేయర్, మెహిదీపట్నం కార్పొరేటర్ మహ్మద్ మాజిద్ హుస్సేన్ ఒక సెట్ నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి లావణ్యకు అందజేశారు. ఇందులో బీ – ఫామ్ అందచేయలేదని, మంగళవారం బీ – ఫామ్ ఇస్తామని చెప్పారని ఆర్ఓ లావణ్య తెలిపారు. ఇప్పటి వరకు నాంపల్లి నియోజకవర్గంలో రెండు నామినేషన్లు అందాయని ఆమె చెప్పారు.

నాంపల్లిలో గెలుపుపై ఎంఐఎం దీమా

మెహిదీపట్నం, నవంబర్ 6 : ప్రజలకు కోట్ల రూపాయలతో మౌలిక సదుపాయాలను కల్పించామని, ప్రజల ఆశీర్వాదంతో అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధిస్తామని నాంపల్లి ఎంఐఎం అభ్యర్థి మహ్మద్ మాజిద్ హుస్సేన్ అన్నారు. సోమవారం నామినేషన్ వేసిన తర్వాత ఆయన మాట్లాడుతూ.. ప్రజలు ఎంఐఎం వెంటే ఉన్నారని, కాంగ్రెస్ కల్లిబుల్లి మాటలు విని మోసపోవడం జరుగదని అన్నారు. ప్రజలకు శాంతి, భద్రతలతో కూడిన జీవితాన్ని అందిస్తూ అభివృద్ధిని కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు.

నాంపల్లి ఎంఐఎం ఎమ్మెల్యే అభ్యర్థిగా రిటర్నింగ్ అధికారి లావణ్యకు నామినేషన్ పత్రాలను అందచేస్తున్న మహ్మద్ మాజిద్ హుస్సేన్

కాంగ్రెస్ అభ్యర్థిగా నాగేశ్ నామినేషన్ దాఖలు

చాంద్రాయణగుట్ట, నవంబర్ 6 : చాంద్రాయణగుట్ట నియోజకవర్గం (67), కాంగ్రెస్ అభ్యర్థిగా బోయ నాగేశ్ బండ్లగూడ మండల కార్యాలయం ఆవరణలోని రిటర్నింగ్ కార్యాలయంలో నామినేషన్ పత్రాలను సోమవారం దాఖలు చేశారు. చాంద్రాయణగుట్ట ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం.సూర్యప్రకాశ్ నామినేషన్ పత్రాలను స్వీకరించారు. నాగేశ్‌తో పాటు సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వెంకటేశ్, కాశమోని శ్యామ్‌రావు ముదిరాజ్ ఉన్నారు.

జియాగూడలో ఎన్నికల ప్రచారం

జియాగూడ, నవంబర్ 6 : జియాగూడ డివిజన్ పరిధిలోని సంజయ్‌నగర్, కేశవస్వామినగర్ తదితర ప్రాంతాల్లో ఇంటింటా తిరుగుతూ కార్వాన్ దర్బార్ మైసమ్మ దేవాలయ కమిటీ చైర్మన్, కార్వాన్ బీజేపీ అభ్యర్థి ఠాకూర్ అమర్‌సింగ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచార రథం వాహనాలకు పూజలు చేసి ప్రారంభించారు.

విక్టరీ చూపుతున్న నాంపల్లి ఎంఐఎం ఎమ్మెల్యే అభ్యర్థి మహ్మద్ మాజిద్ హుస్సేన్

గుట్ట బీఆర్ఎస్ అభ్యర్థి సీతారాంరెడ్డి నామినేషన్ దాఖలు

చాంద్రాయణగుట్ట (67), బీఆర్ఎస్ అభ్యర్థిగా ముప్పిడి సీతారాంరెడ్డి బండ్లగూడ మండల కార్యాలయం ఆవరణలో రిటర్నింగ్ కార్యాలయంలో నామినేషన్ పత్రాలను సోమవారం దాఖలు చేశారు. చాంద్రాయణగుట్ట ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం.సూర్యప్రకాశ్ నామినేషన్ పత్రాలను స్వీకరించారు. సీతారాంరెడ్డి సీనియర్ కార్యకర్తలు లలితాబాగ్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు జమ్మిచెట్టు రాజు, చాంద్రాయణగుట్ట డివిజన్ ప్రధాన కార్యదర్శి నరేశ్ కుమార్, ఎస్టీ విభాగం నాయకుడు గిరిధర్ నాయక్‌లతో కలిసి వెళ్లి నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. - చాంద్రాయణగుట్ట, నవంబర్ 6

బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేయాలి

ఆసిఫ్‌నగర్ బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణను సన్మానిస్తున్న ఆనంద్‌కుమార్ గౌడ్

మెహిదీపట్నం, నవంబర్ 6 : అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేయాలని నాంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జి సీహెచ్.ఆనంద్ కుమార్ గౌడ్ అన్నారు. సోమవారం నాంపల్లి నియోజకవర్గం ఆసిఫ్‌నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చెన్నబత్ని లక్ష్మీనారాయణను ఆనంద్‌కుమార్ గౌడ్ కలిసి ఎన్నికల ప్రణాళికపై చర్చించారు. ఈ సందర్భంగా ఆనంద్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రంలో చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల గెలుపునకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు ప్రదీప్ కుమార్ అగర్వాల్, నవీన్ ముదిరాజ్, నరేందర్ పాల్గొన్నారు.

ఐక్యతాభావం పెంపొందించేందుకు..

సమ్మేళనంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ ముఖేశ్‌సింగ్

అబిడ్స్, నవంబర్ 6 : ప్రజల్లో ఐక్యతా భావం పెంపొందించేందుకు దసరా సమ్మేళనాలు దోహదపడతాయని మాజీ కార్పొరేటర్ ముఖేశ్‌సింగ్ అన్నారు. గుఫానగర్‌లో జరిగిన లోధ్ సమాజ్ దసరా సమ్మేళన వేడుకల్లో సోమవారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోధ్ సమాజ్ నాయకులు లాల్‌బహదూర్ సింగ్, రాజేశ్ సింగ్, నరేందర్ సింగ్, రితేశ్ సింగ్, సంతోష్ సింగ్ మాట్లాడుతూ.. గోషామహల్ నియోజకవర్గంలో 25 వేలకు పైగా లోధ్ కులస్తుల ఓట్లు ఉన్నాయన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లు మాజీ కార్పొరేటర్ ముఖేశ్‌సింగ్‌కు గోషామహల్ బీఆర్ఎస్ టికెట్ ఇస్తే భారీ మెజార్టీతో గెలుపిస్తామన్నారు. బీజేపీ తరహాలో బీఆర్ఎస్ లోధ్‌కే టికెట్ ఇవ్వాలన్నారు.

తహసీల్దార్ ఆఫీస్ వద్ద బందోబస్తు

ఎంఐఎం, కాంగ్రెస్ అభ్యర్థులు సోమవారం నామినేషన్లు వేయనుండటంతో నాంపల్లి నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి కార్యాలయం ఉన్న ఆసిఫ్‌నగర్ తహసీల్దార్ కార్యాలయం వద్ద పోలీసులు బందోబస్తును ఏర్పాటు చేశారు. ఆసిఫ్‌నగర్ ఏసీపీ రాజావెంకట్‌రెడ్డి , గోషామహల్ ట్రాఫిక్ ఏసీపీ ధనలక్ష్మి నేతృత్వంలో ఆసిఫ్‌నగర్, హుమాయూన్ నగర్ ఇన్‌స్పెక్టర్లు, ఆసిఫ్‌నగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, సైదేశ్వర్, బాలకృష్ణారెడ్డి సిబ్బందితో బందోబస్తును నిర్వహించారు. అనివార్య కారణాల వల్ల కాంగ్రెస్ అభ్యర్థి ఫిరోజ్‌ఖాన్ నామినేషన్ దాఖలును వాయిదా వేశారు. - మెహిదీపట్నం, నవంబర్ 6

మరమ్మతుల కారణంగా..

మెహిదీపట్నం, నవంబర్ 6 : విద్యుత్ లైన్లలో మరమ్మతుల కారణంగా ఆసిఫ్‌నగర్ విద్యుత్ సబ్‌డివిజన్ పరిధిలోని 11 కేవీ హుమాయూన్ నగర్ ఫీడర్ హుమాయూన్‌నగర్, మెహిదీపట్నం, ఎంఐజీ హెచ్, శ్రీరాం నగర్, మురాద్ నగర్ ప్రాంతాల్లో మంగళవారం ఉదయం 10 : 30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు , 11 కేవీ డిఫెన్స్ కాలనీ ఫీడర్ కేంద్రీయ విద్యాలయ స్కూల్, హాశంనగర్, మందుల బస్తీ, డిఫెన్స్ కాలనీ ప్రాంతాల్లో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు మెహిదీపట్నం సీబీడీ ఏడీ తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE VIIth SENIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT : HYDERABAD

O.S. No.1300 OF 2012

BETWEEN:
AHMED SALAM BIN MAHFOOZ
...PETITIONER/PLAINTIFF
AND
HABEEB IMRAN @ BABAR & ANOTHER
...RESPONDENTS/DEFENDANTS

NOTICE

To
1. Mr. Habeeb Imran @ baber S/o Habeeb Hyder, Aged 58 Yrs., Occ: Employee
2. Ahmed Ali Yousuf Ali, Aged 88 Yrs., Occ: Nil, Both R/o H.No. 23-2-450, Mughalpura, Hyd.

Please take Notice that the Plaintiff filed Affidavit in Lieu of Examination in Chief of PW-1 and the Hon'ble Court has been pleased to order Notice to both of you by way of this Publication as there was no representation on your behalf nor you. were present. Therefore, the Hon'ble Court ordered for steps against both of you and posted the matter on 16th Nov. 2023. Hence both of you are directed by the Hon'ble Court to be present on 16th Nov. 2023 at 10.30 a.m. in person or through advocate failing which appropriate orders will be passed against you.

BY THE ORDER OF THE COURT

Sd/- FAROOK SALAHUDDIN, M.A. QAYOOM
ADVOCATES, SHAHALIBANDA, HYD. 9440468273